# పసిడి పంజరం

- పద్మలతా జయరాం



**"ప్లీజ్! ఒక్క పదినిమిషాలు మీరు బయట వెయిట్ చేయండి. పాపతో పర్సనల్‌గా మాట్లాడాలి" అడిగింది డాక్టర్ శశి.**

అయిష్టంగానే కుర్చీలోంచి లేచింది రాజేశ్వరి.

"డాక్టర్‌గారు అడిగినదానికి సరిగ్గా ఆన్సర్ చెప్పు" కూతురితో అని గదిలోంచి బైటికి నడిచింది.

ప్రశాంతంగా ఉన్న గది గోడల్ని విప్పారిన కళ్ళతో పరిశీలనగా చూస్తోంది సుమ. తెల్లటి ఆయిల్ పెయింట్ కోటెడ్ గోడ మీద నుండి చిన్నారి పాపాయి నవ్వుతోంది. అమ్మ చేతిల్లో పొందిగ్గా ఒదిగి అమాయకంగా తొంగి చూస్తున్నాడు ఓ చిన్నారి మరో ఫోటోలో. డాక్టర్‌గారి టేబిల్ మీద ఉన్న క్యాలెండర్‌లో అరిస్టాటిల్, ఆ ప్రక్కనే అరవిందయోగి విగ్రహం, టేబిల్ ఎదురుగా కూర్చున్న డాక్టర్ శశి.

ఒకింత భయంగా, మరికొంత అనుమానంగా చూస్తోంది సుమ డాక్టర్ వైపు.

"వెల్! నీ పేరు ఏమని చెప్పావు?" నవ్వుతూ అడిగింది ఆవిడ.

"సుమ"

"చాలా బాగుందమ్మా నీ పేరు. ఫోర్తు క్లాసు చదువుతున్నావు కదూ!"

"యస్ మేడమ్" చెప్పింది సుమ. డాక్టర్ అడగబోయే విషయాలేమిటో ఆ చిన్నారి బుర్రకు అందడం లేదు. అమ్మ తనను గురించి ఆవిడతో చాలా చెప్పింది. బాధని, కోపాన్నీ పళ్ళ మధ్య బిగించి ఆవేదనతో అమ్మ మాట్లాడిన మాటల్ని, డాక్టర్ చాలా ఓపికగా

# పుస్తకాలు

పుస్తకము:
**కావ్య గౌతమి**(నిర్వచన కావ్యము)
రచయిత :
**డా॥జొన్నలగడ్డ మృత్యుంజయరావు,**
ఎం.ఏ, పి.హెచ్.డి.
మూల్యము: **రూ.100/-** పేజీలు: **85**
**ప్రతులకు: శ్రీమతి జొన్నలగడ్డ శకుంతల**
**23-15-4/4 జయభారతి,**
**నన్నయవీధి, సుభాష్ నగర్,**
**రాజమండ్రి- 533105**



**కా**వ్య గౌతమి సృజనాత్మక కావ్యం. మృత్యుంజయరావు మనోభృంగాలలో పెల్లుబికిన కవితాఝరి కావ్య గౌతమి. నన్నయశైలిని పుణికి పుచ్చుకొన్నది కావ్యగౌతమి. చక్కని ఇతి వృత్తంతో- రసౌచితంగా, పదగుంభనలతో మృత్యుంజయరావు కలం నుండి దూకింది కావ్యగౌతమి. ఎన్నుకొన్న నాల్గు ఘట్టములు రచయిత ప్రజ్ఞాపాటవములు. ప్రారంభ పద్యం ఓ సుమం- మనఃగోదావరిలో జలకమాడిస్తుంది. కావ్యగౌతమి కవరు పేజీ కన్నులకు మిఱుమిట్లు గొల్పుతూ, గోదావరీ ఝరులు సాగుచున్నవా! యన్నట్లు శోభగులీనుచున్నది. ఆది ఘట్టము, కవితా ఘట్టము, క్షేత్ర ఘట్టము, సంవాద ఘట్టము- రచయిత పూర్వకవుల గౌరవ విధాన తార్కాణం. వివిధ స్తుతుల శీర్షికన తొల్త విఘ్నేశ్వర స్తుతి గాక వాణీ స్తుతితో ప్రారంభించుట కొంగ్రొత్త (పంథా)గా నున్నది. వీరి స్తుతులు భగవత్ సాక్షాత్కారాలు. ఆధునిక కవి పుంగవుల శ్లాఘ్యతల సంతరించుకొని ఆశీర్వాదము లందిన కావ్య సరస్వతియే కావ్యగౌతమి. తిక్కన నిర్వచనోత్తర రామాయణాన్ని సృజిస్తే ఈ కవి జక్కన్న మృత్యుంజయరావు. నిర్వచన కావ్య గౌతమి స్యందనాన్ని నిర్మించి - సాహిత్య లోకంలో విహరింపజేసినారు. వీరి అకుంఠిత దీక్ష, సాహిత్య సేవ ఆచంద్రతారార్కమై కావ్య గౌతమి(గా) నిలిచి, ప్రతి హృదయం ఆనంద తరంగాలలో నూగుతూనే యుంటుంది.

ఇక గోదావరి ఏఏ కవులు తనలో స్నానమాడి పునీతులై తనను కీర్తించిరో, ఆ కవుల ఘనతలను వివరించు విధానము, విశదీకరించు పథము, నేర్పు రచయిత మృత్యుంజయరావుకే దక్కుతుంది. మొత్తం మీద కావ్యగౌతమి, సాహిత్య పిపాసక, పాఠకహృదయాలను రంజింప జేసే పద్య సుమగంధ విరాజిని. పాఠకులు, సాహిత్యాభిలాషులు, పఠింపదగిన గ్రంథం. హస్త భూషణం, జ్ఞానవిరాజితం. గ్రంథాలయాలకు శోభాయమానం. తెప్పించుకొని ఉపయుక్తుల గుదురుగాక.

**-విద్వాన్ కో॥శ్రీ॥**

---

విన్నారు. ఆ విషయాలే మరింత లోతుగా పరిశీలించడం కోసం కావచ్చు, ఆవిడ తనని ఉంచి అమ్మని పంపారు బైటికి. ఏమో? ఏం అడుగుతారో! ఆ పిల్ల ఆందోళనను, బిగించిన గుప్పిళ్ళూ, అవిశ్రాంతంగా వూగుతున్న కాళ్ళూ తెలియజేస్తున్నాయి. బిక్కముఖం వేసుకుని చూస్తోంది సుమ.

"సుమా! నీ కళ్ళు చాలా ఎక్స్‌ప్రెసివ్‌గా ఉన్నాయి. డాన్స్ నేర్చుకోరా! చాలా బావుంటుంది. అన్నట్లు నువ్వు సంగీతం నేర్చుకుంటున్నావు కదూ!" అడిగింది డాక్టర్.

"అవును మేడమ్! వర్ణాలు నేర్చుకుంటున్నాను".

"వెరీగుడ్. సంగీతం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. మార్క్స్‌లో బాగా రాణిస్తారు. సరే! నీకు ఇష్టమైన విషయాలేమిటీ? అదే వాట్ ఆర్ యువర్ హాబీస్?"

"హాబీ అంటే ఏంటి డాక్టర్?" ఎదురు ప్రశ్న వేసింది సుమ.

"అవేనమ్మా! హాబీస్ అంటే నీ ఫ్రీ టైమ్‌లో నువ్వు చేసే పనులు. నీకు ఆనందం కలిగించే పనులు అన్నమాట." నవ్వింది డాక్టర్ శశి.

మౌనంగా ఉండిపోయింది సుమ.

"డోంట్ ఫీల్ షై. వి ఆర్ ఫ్రెండ్స్. ఏమిటీ నీ హాబీస్?"

"నాకు తెలియదు డాక్టర్" నిస్సహాయంగా అంది సుమ.

"అరె! ఫ్రీ టైమ్ అక్టివిటీస్ ఏంటమ్మా? హోం వర్క్, సంగీతం కాకుండా ఏమైనా సరే! ఆటలూ, క్రాఫ్ట్స్, పెయింటింగ్, రీడింగ్ ఇలా. ఇలాంటివేం నీకు ఇంటరెస్ట్ లేదా!" మరింత విపులీకరించింది శశి తన ప్రశ్నని.

"డాక్టర్ అసలు నాకు ఫ్రీ టైమ్ ఉండదు"

సుమ జవాబు విన్నాక భ్రుకుటి ముడిపడింది శశికి. ఆమెకు సమస్య సగానికి పైగానే ఈ చిన్న జవాబుతో అర్థమైపోయింది.

"ఓ.కె. నిన్ను నేను మళ్ళీ రేపోసారి కలుస్తాను. ఒక్కసారి అమ్మని పిలువు".

రాజేశ్వరి వచ్చింది లోపలికి.

"మేడమ్! మీరు రేపు పాపని, వాళ్ళ నాన్నగారితో పంపండి. నేనూ, సుమా చాలా మాట్లాడుకోవాలి. ఐ అడ్మైర్ హర్ ఐస్. ఆ కళ్ళలో నాకు ఎన్నో భావాలు కనిపిస్తున్నాయి. నాకు సుమతో ఫ్రెండ్‌షిప్ చెయ్యాలనుంది. మేమిద్దరం చాలా కబుర్లు చెప్పుకోవాలి కదూ సుమా!" తియ్యని మాటల ఒరవడితో కరిగిపోయింది చిన్నారి సుమ. అంత మార్దవాన్ని ఆమె ఎన్నడూ వినలేదు. శశీ డాక్టర్ మీద ఆమెకి చెప్పలేనంత ప్రేమ పుట్టుకొచ్చింది.

"అయ్ లవ్యూ డాక్టర్" మనస్ఫూర్తిగా అని, డాక్టర్‌కి బై చెప్పి, తల్లితో కలిసి బైటికి నడిచింది సుమ.


* * *

"ఈ రోజు చిత్రమైన కేస్ డీల్ చెయ్యాల్సివచ్చింది అభీ" భర్తకి భోజనం వడ్డిస్తూ అంది శశి.

"ఈ కౌన్సిలింగ్ ఇన్స్టిట్యూట్ మొదలు పెట్టినప్పటినుంచీ నీకు చిత్రమైన కేసులే తగుల్తున్నట్లున్నాయి" నవ్వాడు అభినవ్.

"సామాన్యంగా ప్రేమలో పడ్డ టీనేజర్సు, అవగాహన లోపించిన భార్యాభర్తలు, ప్రేమ విఫలమై, ఆవేదన చెందే భగ్న ప్రేమికులు, అదీ కాకపోతే ఆదరణ లోపించిన వ్యక్తులు ఇలాంటి వాళ్ళే తారసపడ్డారు" ఆగింది శశి.

"అఫ్‌కోర్స్. అలాంటి వాళ్ళే కదా జీవితం మీద విరక్తి పెంచుకునేది. కౌన్సిలింగ్ అవసరం వాళ్ళకి చాలా ఉంది. సరయిన సమయంలో సరయిన అవగాహన లేకపోతే ఒక్కోసారి విలువైన మనుషుల్ని సమాజం కోల్పోవాల్సి వస్తుంది" అన్నం కలుపుకుంటూ అన్నాడు అభినవ్.



"సరిగ్గా చెప్పావు అభీ. ఈరోజు వచ్చినది అడల్ట్ కాదు. అభం శుభం తెలియని ఏడెనిమిదేళ్ళ పసిపిల్ల. వాళ్ళమ్మ ఆ అమ్మాయిని తీసుకొచ్చింది కౌన్సిలింగ్ కోసం".

"క్వయిట్ ఇంటరెస్టింగ్. అంత చిన్న పిల్లకి ఏమిటి కౌన్సిలింగ్ అవసరం" ఆశ్చర్యపోయాడు.

"ఇంకా కౌన్సిలింగ్ పూర్తికాలేదు అభీ! అసలు కేసు ఏమిటంటే... ఆ పాప పేరు సుమ. నాలుగో తరగతి చదువుతోంది ఓ కార్పొరేట్ కాన్వెంట్‌లో. క్రితం ఏడాది దాకా చాలా ఇంటలిజెంట్‌గా ఉండేదట. ఎప్పుడూ క్లాస్ ఫస్టట. అంతేకాదు, ఈ పాప రెండేళ్ళ వయస్సులోనే, అన్ని దేశాల పేర్లు వాటి కరెన్సీ, కాపిటల్ సిటీ వగైరాలన్నీ టకటకా చెప్పేదట" చెప్పింది శశి.

"సో.... వాట్ ఈజ్ హ్యాపినింగ్ నౌ? ఇప్పుడు చదువులో డల్ అయిందా" అడిగాడు అభి.

"అంతే కాదట. పిల్ల అదోరకంగా మందంగా తయారైందట. ప్రతి విషయంలోనూ, తల్లి సహాయం అవసరం అవుతోందట. నిద్ర లేచిన దగ్గర్నుండే బ్రష్ చేసుకోమని చెప్పాలి. స్కూల్‌కి తయారు చేయాలి. ఇది చదువు, అది రాయి. అక్కడికి వెళ్ళు, ఇలా మాట్లాడు ఇలా అన్నీ చెప్తేనే చేస్తోందట. లేకపోతే మందకొడిగా ఉండిపోతోందట. ఎంతో చురుకుగా చాకులా ఉండే పిల్ల అలా తయారయ్యేసరికి ఆ తల్లి పడే ఆందోళన అంతా ఇంతా కాదు" బాధగా అంది శశి.

"ఒకే పాప కాబోలు వాళ్ళకి" అన్నాడు అభి.

"ఔను. నీకెలా తెలుసు?" ఆశ్చర్యపోయింది.

"ఒక్క సంతానం ఉన్నప్పుడే, ఎవరికైనా అంత కన్‌సర్న్ ఉండేది. ప్రాణాలన్నీ వాళ్ళ మీదే పెట్టుకుంటారు. ఆశలన్నీ వాళ్ళ మీదే ప్రోగు చేసుకుని, తీరని తమ కోరికల్ని వారి ద్వారా తీర్చుకోవాలని ప్రయత్నించే పెద్దలు ఈ రోజుల్లో ఎక్కువ".

"అంతేనంటావా?" సాలోచనగా అంది శశి.

## 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?'

**అం**టూ విలేఖరిని నిలేసిందట నటి వింధ్య. శ్రుతి మించిన ఎక్స్‌పోజింగ్‌కి పాల్పడుతోందంటూ అందరూ విమర్శిస్తుండడంతో "వయసులో వున్నప్పుడు కాకపోతే ప్రేక్షకులు యింకెప్పుడు చూస్తారో మీరే చెప్పండంటూ" అడిగిందట వింధ్య. ఆ మాటా నిజమేనేమోనని ఆ అమాయక విలేఖరి అను కుంటుండగానే 'అయినా నేను మాత్రమే ఎక్స్‌పోజింగ్ చేస్తున్నట్లు నన్నే అడుగుతారే?" అని తన మరో సందేహాన్ని వెలిబుచ్చిందట. నిజమేనేమో!

"ఐ థింక్ సో! ఇంకా కౌన్సిలింగ్ పూర్తి కాలేదు అన్నావుగా. డీటెయిల్స్ అన్నీ తర్వాత చెప్పు. నాకు పనికొస్తాయి టీచింగ్‌కి" చెప్పాడు అభి టేబిల్ దగ్గర నుండి లేస్తూ.

* * *

"హాయ్ సుమా! గ్లాడ్ టు సీ యూ!" తండ్రి చెయ్యి పట్టుకుని లోనికి వచ్చిన సుమని ఆహ్వానించింది డాక్టర్ శశి.

"పాపను తీసుకుని నన్ను రమ్మన్నారట" కూర్చోబోతూ అడిగాడు సుమ తండ్రి రవి.

"అవును. సుమలాంటి పాపను పొందిన మీరు రియల్లీ లక్కీ. ఇంత క్యూట్ అండ్ ప్రౌడ్ గాళ్ మీ డాటర్ కావడం వల్ల యూ షుడ్ ఫీల్ రియల్లీ ప్రౌడ్" సుమని, తనకు దగ్గరగా ఉన్న ఛెయిర్‌లో కూర్చోపెట్టుకుని, తన చేతిలోని చాక్‌లేట్ బార్ అందిస్తూ అంది శశి.

అంత ప్రేమ పూర్వకమయిన సంభాషణను వూహించలేదు రవి.

"అఫ్ కోర్స్. మీరు చెప్పింది నిజమే. కానీ" నసిగాడు.

"నో మోర్ ఇఫ్స్ అండ్ బట్స్. నాకు కొద్దిసేపు సుమతో కబుర్లు చెప్పుకోవాలని ఉంది. వుడ్ యూ స్పేర్ అజ్" అడిగింది డాక్టర్ శశి.

"యాజ్ యు విష్" బైటికి నడిచాడు రవి, కూతుర్ని ఓసారి చూసి.

"సుమా! నీ చిన్నప్పుడు, అంటే ఇంకా మాటలు కూడా సరిగా రాని వయసులో బోలెడు జనరల్ నాలెడ్జ్ క్వశ్చన్స్ సరిగ్గా ఆన్సర్ చేసేదానివట. ఇప్పుడు కూడా నీకు ఆ ఇంట్రస్ట్ ఉందా?" యధాలాపంగా అడిగింది శశి.

"ఉంది డాక్టర్. నాకు బుక్స్ చదవడం ఇష్టం. కానీ ప్చ్! టైమే ఉండదు" దిగులుగా అంది సుమ.

"అదేం?"

"నిద్ర లేచిన దగ్గర్నుండీ డెయిలీ రొటీన్‌లో నాకు టైమ్ ఎక్కడ దొరుకుతుంది?" ప్రశ్నించింది సుమ.

"అదేమిటి? ఉదయం, సాయంత్రం తీరిక సమయాలే కదా!"

"ఉహు! నాకు లీజర్ టైం అనేదే లేదు". ఒక్క నిమిషం ఎక్కడ వేస్ట్ అయినా అమ్మ ఊరుకోదు. నా వెంట వెంట తిరుగుతూ, నన్ను కనిపెడుతూనే ఉంటుంది. పాపం, నా వల్ల అమ్మకి ఎంత కష్టమో!" దిగులు మళ్ళీ ధ్వనించింది.

"ఐ.సీ. నాకు నీ డెయిలీ రొటీన్ వినాలని ఉంది. ఏదీ చెప్పు" ఉత్సాహంగా అడిగింది శశి.

"ఎందుకు?" అనుమానంగా అడిగింది సుమ

"ఏంలేదు. నీకు లీజర్ టైం నేనేమైనా క్రియేట్ చెయ్యగలనేమో, అని ట్రై చేస్తాను. అంతే" నవ్వింది శశి.

ఆసక్తిగా అడుగుతున్నది ఓ డాక్టర్‌లాగా కాక, ఓ ఫ్రెండ్‌లాగా అనిపించింది సుమకి.

ఇన్నాళ్ళకి తన కష్టాలని వినే ఓ ఆప్తురాలు దొరికినందుకు, ఆనందంగా అనిపించింది.

"నేను మిమ్మల్ని ఆంటీ అని పిలవొచ్చా?"

"నిరభ్యంతరంగా పిలవొచ్చు".

"నేను చెప్పిన విషయాన్ని మా అమ్మ నాన్నలకి చెప్పరుగా" అంతలోనే సుమకి సందేహం.

"నో! నెవర్!" హామీ ఇచ్చింది డాక్టర్.

"ఆంటీ! ఐ హేట్ మై మదర్. మా అమ్మంటే నాకు ఇష్టం లేదు. నాకు ఎక్కడికైనా వెళ్ళిపోవాలనుంది. అమ్మ లేని చోటుకి" ఏడుపొస్తోంది సుమకి.

"ఛ. అలా అనొచ్చా! మీ అమ్మకి నువ్వంటే ఎంత ప్రేమో చూడు. నీకోసం కదూ అమ్మ నిన్ను నా దగ్గరికి తెచ్చింది. నువ్వు బాగా చదివి, ప్రయోజకురాలివి అయితే నీకే కదా లాభం" అనునయంగా అంది శశి.

మౌనంగా ఉండిపోయింది సుమ.

"సరే! నీ రోజు వారీ కార్యక్రమం చెప్తానన్నావు కదూ!" గుర్తు చేసింది డాక్టర్.


"ప్రొద్దున్నే నాలుగున్నరకి అమ్మ లేపుతుంది. అరగంటసేపు నా చేత యోగా చేయిస్తుంది. అయిదు కాగానే నన్ను దగ్గరుండి ముఖం కడిగిస్తుంది. గొంతులో కఫం అంతా బయటకు రావాలని, వేళ్ళు గొంతులో పెట్టి, వాంతి అయ్యేలా ప్రయత్నించమంటుంది. నా గొంతు ఎంత నొప్పి పెడుతుందో! అయినా మమ్మీ వినదు. దగ్గి, దగ్గి నా ప్రాణం పోతుంది ఆంటీ. నిజం. తర్వాత పెద్ద గ్లాస్ కాంప్లాన్. ఆ పైన ఏడున్నర దాకా చదువు. ఆ తర్వాత స్నానం. డ్రస్ వేసుకుని రాగానే, పూజ గదిలో కూర్చోబెట్టి విష్ణు సహస్రనామంలో కొన్ని శ్లోకాలు, భగవద్గీతలో కొన్ని శ్లోకాలూ చదివిస్తుంది. అది ఒక అరగంట. అది అయ్యాక అన్నం పెట్టి వ్యాన్ ఎక్కిస్తుంది" ఆగింది సుమ.

"టైట్ షెడ్యూల్ అన్నమాట. మరి స్కూల్‌లో ఎలా ఉంటుంది?"

"మా స్కూల్లో ఒక్క పీరియడ్ లీజర్ ఉండదు ఆంటీ! మూడున్నర దాకా మామూలు క్లాసెస్. అయిదున్నర దాకా రివిజన్ క్లాసెస్".

"ప్చ్! మరి సాయంత్రం అయినా కాస్త ఫ్రీ టైం దొరుకుతుందా".

"ఉహూ! సాయంత్రం రాగానే అమ్మ టిఫిన్, పాలు ఇచ్చి నన్ను తీసుకుని, స్యూటీ మీద సంగీతానికి తీసుకెళుతుంది. మళ్ళీ ఇంటికి వచ్చాక హోం వర్క్ రాసుకోవాలి. అది అయ్యాక అన్నం తింటూ టి.వి.లో న్యూస్ చూడాలి. పడుకునే ముందు పద్యాలు చదువుకోవాలి. జ్యూస్ తాగాలి".



ఈ కార్యక్రమం పట్టికలో తీరిక చిక్కే సమయం ఎప్పుడో శశికి అర్థం కాలేదు.

"ఆదివారం శెలవు కదా! ఆ రోజుల్లో తీరికే కదూ".

"ఉహూ! ఆదివారం ప్రొద్దున చెస్ క్లాస్‌కి, సాయంత్రం కారమ్స్ క్లాసెస్‌కి వెళ్ళాలి. చాలా దూరం కాబట్టి నాన్నగారు తీసుకువెళ్తారు. మధ్యాహ్నం అమ్మ నా చేత లెసన్స్ అన్నీ రివైజ్ చేయిస్తుంది" చెప్పింది సుమ.

"మరి ఆటలు? అవెప్పుడూ?"

"ఆటలు లేవు. ఏం లేవు ఆంటీ. యోగా రోజూ చేస్తావు కదా! అదే నీకు మంచి ఎక్సర్‌సైజ్ అంటుంది అమ్మ" బాధగా అంది సుమ.

రోజుకి పన్నెండు గంటలు పనిచేసినా, తనకూ అంటూ ఓ గంట కేటాయించు కోగలుగుతోంది. రెక్కలు మొలిచిన పక్షిలా ఆనందంగా ఎగరాల్సిన పసిపిల్లకి ఒక్క నిమిషం కూడా తీరిక లేకపోవడం ఏమిటో వింతగా అనిపించింది శశికి. అనుభూతుల్ని హృదయంలో పదిలపరుచుకుని, భవిష్యత్తుకోసం భద్రంగా దాచుకోవాల్సిన వయస్సులో, క్రమశిక్షణ పేరుతో ఆ అపురూప క్షణాల్ని నాశనం చేయడం ఎంత అమానుషం? ఇపుడిపుడే వికసిస్తున్న ఆ మేధస్సుకి కాసింత స్వేచ్ఛ ఇవ్వకపోతే, ఆ పసిమొగ్గ, చిరుప్రాయంలోనే ముకుళించుకు పోతుంది. తనని, తన భావాల్ని వెల్లడించు కోవడానికి ఓ తోడు కావాలి. తన వయసు వాళ్ళతో హాయిగా ఆడుకునే అవకాశం లేకపోతే ఎదగాల్సిన ఆ పిల్ల మనసూ ఎదగదు, వయసూ ఎదగదు.

ఇప్పుడు శశికి అర్థమయింది, సుమలోని స్తబ్ధతకు కారణం ఏమిటో!

## 'సెక్సీ హౌస్ వైఫ్'గా ప్రియాంకాచోప్రా!

భారతదేశ 'సెక్సీ హౌస్ వైఫ్'గా ప్రియాంకాచోప్రా ఎన్నికయింది. 'మర్డర్' సినిమాలో మల్లికాషెరావత్, 'హవాస్' సినిమాలో మేఘనా నాయుడు విజృంభించి చేసిన దానికన్నా 'యకీన్' సినిమాలో ప్రియాంకాచోప్రా మరింత రెచ్చిపోయిందన్నది బాలీవుడ్ పరిశీలకుల అభిప్రాయం. దాంతో ఏకగ్రీవంగా ప్రియాంకాచోప్రా సెక్సీ హౌస్ వైఫ్‌గా ఎన్నికయింది.

"సుమా! నీకు హాబీస్ అంటే తెలీలేదు కదూ! నాకు ఈ విషయం చెప్పు. నీకు ఎలా ఉండాలని ఉంది?" లాలన శశి గొంతులో.

"ఆంటీ! నాకు గులాబీ పూలంటే ఇష్టం. కుక్క పిల్లలంటే ఇష్టం. వానలో ఆడుకుంటే ఇష్టం. నక్షత్రాలు లెక్కెట్టటం ఇష్టం. కార్టూన్ షో చూడడం ఇష్టం. ఇసుకలో గుడి కట్టి శంకులతో ఆ గుడికి ప్రహరీ కట్టడం ఇష్టం. మా ఇంటి ముందున్న గుడిసెలో ఉండే రాజులమ్మ పిల్లలు ఇవన్నీ చేస్తారు. నాకూ అలాగే ఉండాలని ఉంది. వాళ్ళు గుడిసెలో ఉంటారు. బడికి వెళ్ళరు. నేనూ అలాగే హాయిగా ఆడుకుంటూ ఉండాలి. అమ్మ అందుకు తిట్టకుండా ఉండాలి. నాన్న కూడా నన్ను ఏమీ అనకూడదు. ఆంటీ! నాకు అలా ఉండటం ఇష్టం. నిజం ఆంటీ" సుమ కళ్ళ నిండా నీరు.

"ఓ.కె. అలాగే! నీ కోరిక తీర్చే పూచీ నాది" సుమను దగ్గరికి తీసుకుని ముద్దిచ్చింది శశి.

తండ్రిని తీసికొచ్చింది సుమ లోపలికి.

"ఏమిటి డాక్టర్! ఏమైనా వర్కవుట్ అయిందా!" అడిగాడు రవి లోనికి వస్తూనే.

"ఒక్క నిముషం" అని,

"సుమా! నువ్వు మా గార్డెన్‌ని చూస్తావా! బోలెడు గులాబీలున్నాయి. కావాలంటే అక్కడే ఉంటాడు మాలీ. అడిగి కోసుకోవచ్చు. నువ్వు వచ్చేదాకా మీ నాన్నగారు ఇక్కడే ఉంటారు" అంది సుమతో శశి.

గులాబీల పేరు వినటంతోటే, ఆనందంగా బైటికి పరిగెత్తింది సుమ.

"సర్! మీ పాప ఆక్రోశం మీరే వినండి. అహ! ఇప్పుడు కాదు. ఇంటి దగ్గర మీరు మీ భార్యగారు, పాప లేని సమయం చూసి వినండి. ఇప్పుడు నేను చెప్పబోయే విషయాలు కూడా రికార్డ్ అవుతున్నాయ్. వెళ్ళేటప్పుడు కేసెట్ తీసుకు వెళ్ళండి. ఆమె తల్లి చాలా ఆవేశంగా ఉన్నారు. అందుకే నేను మిమ్మల్ని రమ్మన్నాను. చూడండీ....

"చిన్నారుల మనసులు స్వచ్ఛంగా ఉంటాయి. మనలాగా లోకం తెలియదు కనుక, కల్మషం, కక్ష వగైరా దుర్గుణాలు అంటవు. అలాగే మనకున్న ఆశలు, ఆశయాలు కూడా ఆ మనసులకి తెలియవు. తూనీగల్లా ఎగిరి ఆడుకునే ఆ స్వేచ్ఛాభిలాషల్ని చదువుల పేరుతో, క్రమశిక్షణ పేరుతో బంధిస్తూంటే, నిస్సహాయంగా మారిపోతున్నారు వాళ్ళు. జైలులో ఖైదీల్లా, ఇల్లు అనే బంగారు పంజరంలో వాళ్ళు బంధింపబడుతున్నారు. మన తీరని కోర్కెలు, వాళ్ళ కాళ్ళకి సంకెళ్ళు వేస్తున్నాయ్. ఇది ఎంతవరకు సమంజసం?" ఆవేదనగా అంది శశి.

"నాకు సరిగ్గా అర్థం కావడం లేదు" అయోమయంగా అన్నాడు రవి.


"సర్! మీరు సుమకి కౌన్సిలింగ్ చేయమని నా వద్దకు తెచ్చారు. ఆమెని మునుపటిలా బ్రిలియంట్‌గా మారేలా చేయమని అన్నారు.



ఇంటింటి పద్యాలు

ఆరుద్ర

**ఇరుగుపొరుగు నిప్పుల్చెరుగు**



**పక్కవాళ్ళ ఆవు మా పెరట్లోనే**
**మేస్తుంది**
**పక్కవాళ్ళ కోడి మా గోడెక్కి**
**కూస్తుంది**
**అని మేమనుకుంటాం**
**పక్కవాళ్ళ కుక్క మా ఆవునే**
**తరిమేస్తుంది**
**పక్కవాళ్ళ పిల్లి మా కోడినే తినేస్తుంది**
**అని వాళ్ళనుకుంటారు**

నిజానికి కౌన్సిలింగ్ అవసరం ఆమెకు కాదు, ఆమె తల్లికి".

"అదేమిటీ?"

"అవునండీ! ఆ పసి మనసులో గూడు కట్టుకున్న బాధని మీరు వినండి. క్రమశిక్షణ పేరుతో మీరు విధించిన అనవసరపు కట్టుబాట్లను, మీకు మీరే విశ్లేషించుకోండి. ఉదయాస్తమయాల అందాలు, పచ్చని చెట్ల మధ్య తిరిగే స్వేచ్ఛ, తనతోటి పిల్లలతో హాయిగా ఆడుకునే అవకాశం ఆమెకు అందుతున్నాయా? అసలు ఆ పసి మనసుకి ఏం కావాలో మీరు అందిస్తున్నారా! ఆరోగ్యం కోసం ఎక్సర్‌సైజులు చేయిస్తున్నారే! మరి మానసిక ఆరోగ్యం మాట ఏమిటి? ఫారం కోళ్ళ మాదిరి సమయానికి తిండి, చదువు అందిస్తూ ఏమాత్రం రిక్రియేషన్ లేకుండా పెంచితే అభివృద్ధి వస్తుందా! మరో విషయం. పిల్లలకి, చదువు కావాలి. దానితో పాటు మరో వ్యాసంగం ఉండాలి. నిజమే. కానీ ఆ పిల్లకు మీరు ఎన్నో విధాలుగా ప్రావీణ్యతను ఆపాదించాలనుకుంటున్నారు. చదువు, సంగీతం, యోగా, చెస్, కారమ్స్ ఇవి కాక భగవద్భక్తి. ఇన్ని వ్యాపకాలు ఒక వ్యక్తిలో, ముఖ్యంగా ఈ వయసులో సాధ్యమా? ఇది ఓ రకంగా మానసిక బలాత్కారమే. మీ చేతులతో మీరే ఓ పసి మనసుని చంపేస్తున్నారు. ఆమెలోని సృజనాత్మకతని హత్య చేస్తున్నారు. ఆమెని ఆలోచించుకునే వ్యవధి లేకుండా ఓ మర మనిషిలా తయారు చేస్తున్నారు. మీ అత్యాశలకి ఆ అమాయకపు ఆడపిల్ల మనసు అతలాకుతలం అయిపోతోంది. తనకంటూ ఓ మెదడున్నదని మరచిపోతోంది. అందుకే, ఏ పనీ స్వతంత్రంగా చెయ్యలేకపోతోంది. మీరు ఇచ్చే ఆజ్ఞలను పాటిస్తూ, అయిష్టాన్ని మనసులోనే దాచుకుని బ్రతుకుతోంది. ఇదే మీరు ఇంకా కంటిన్యూ చేస్తే, సైకోగా మారే ప్రమాదం ఉంది.

ఇప్పటికైనా మేల్కోండి. ఆ పసిడి పంజరంలోంచి సుమని బైటికి తీసి, స్వేచ్ఛని ప్రసాదించండి. ప్లీజ్".

డాక్టర్ మాటలకి కన్నీరు ఆగలేదు రవికి.

క్యాసెట్ తీసి ఇచ్చింది శశి.

"ఆంటీ! థాంక్యూ ఆంటీ!" చేతుల నిండా గులాబీపూలతో, కళ్ళనిండా మెరుపులతో. ఎగురుతూ వస్తున్న కూతుర్ని చూసిన రవి, అమాంతం ఎత్తుకుని ముద్దాడాడు.

అతనేం చెప్పకపోయినా, రాబోయే మార్పుని గుర్తించిన డాక్టర్ శశి తృప్తిగా నిట్టూర్చింది.